ఖైరతాబాద్‌లో డెంగీ కలకలం

69 కేసులు నమోదు



లేక్ బంజారాచెరువులో డ్రోన్ సాయంతో దోమల నివారణ మందును పిచికారి చేస్తున్న దృశ్యం

- 143 హైరిస్క్ ప్రాంతాల గుర్తింపు
- సిబ్బంది లేమితో యాంటీ లార్వా ఆపరేషన్‌కు ఇబ్బందులు

ఖైరతాబాద్, జూలై 27 (ఆంధ్రజ్యోతి): జ్వరాలతో ఖైరతాబాద్ అల్లాడిపోతున్నది. కొద్ది రోజులుగా వర్షాలు పడుతుండడం.. వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు రావడంతో జ్వరాలు ప్రబలుతున్నాయి. ప్రజలు మలేరియా, చికెన్‌గున్యాలతో పాటు డెంగీ వ్యాధి బారిన పడుతున్నారు. ఖైతరాబాద్‌లో ముఖ్యంగా డెంగీ కేసులు ఎక్కువగా నమోదవడం ఆందోళన కలిగిస్తోంది. రెండు, మూడు రోజులుగా ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ పరిధిలో డెంగీ కేసులు ఎక్కువగా నమోదు కావడంతో జనం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఎంటమాలజీ విభాగం వారు యాంటీ లార్వా ఆపరేషన్ చేపడుతున్నామని చెబుతున్నప్పటికీ దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. దోమల ఫాగింగ్ సరిగా జరగడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

పంజా విసురుతున్న డెంగీ ఫీవర్..

ఖైరతాబాద్, సనత్‌నగర్, జూబ్లీహిల్స్‌లలో డెంగీ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. నేటి వరకు ఖైరతాబాద్ జోన్‌లో 69 డెంగీ కేసులు నమోదు కాగా.. 143 హైరిస్క్ ప్రాంతాలను అధికారులు గుర్తించారు. ముఖ్యంగా ఖైరతాబాద్ సర్కిల్‌లో 16 కేసులు నమోదు కాగా.. ఖైరతాబాద్ వార్డులోని ఎంఎస్ మక్తా, మారుతీనగర్, ఇందిరానగర్‌కాలనీ,సోమాజిగూడ వార్డులో బీఎస్ మక్తా, అమీర్‌పేట వార్డులో శ్రీనివాస కాలనీ, సనత్‌నగర్ వార్డులో ఎస్‌ఆర్‌టీ కాలనీ, డీఎన్‌ఎం కాలనీలు మొత్తం 7 హైరిస్క్ ప్రాంతాలను గుర్తించారు. ఇక జూబ్లీహిల్స్ సర్కిల్‌లో 7 డెంగీ కేసులు నమోదు కాగా ఇందిరానగర్, వెంకటేశ్వరనగర్, జహీర్‌నగర్, గుల్షన్‌కాలనీ, ద్వారకానగర్, దత్తాత్రేయనగర్ మొత్తం 6 హైరిస్క్ ప్రాంతాలను గుర్తించారు.



దోమల నిర్మూలనకు యాంటీ లార్వా ఆపరేషన్ చేస్తున్న ఎంటమాలజీ సిబ్బంది

సిబ్బంది కొరత..

అసలే వర్షాకాలం.. ఆపై విషజ్వరాలతో ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ ప్రజలు అల్లాడిపోతున్నారు. ఈ సమయంలో ఎంటమాలజీ విభాగం వారు ఎక్కువగా పని చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఖైరతాబాద్ జోన్‌లో 51 మంది సిబ్బంది దీర్ఘకాలిక సెలవుల్లో ఉన్నారు. సిబ్బంది లేమితో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దోమలు విజృంభిస్తుండడంతో ప్రజలు ఫ్యాన్లు పెద్దగా పెట్టుకోవడం, ఆలౌట్లు, దోమల బ్యాటు వాడుతూ ఉపశమనం పొందుతున్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఎంటమాలజీ సిబ్బంది సంఖ్యను పెంచి ప్రజలు రోగాల బారిన పడకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

డెంగీ కేసులు సగానికి తగ్గాయి..



దోమల నివారణకు యాంటీ లార్వా ఆపరేషన్లు చేపట్టాం. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు రోజూ ఒక వార్డులో ఫాగింగ్ చేస్తున్నాం. గత సంవత్సరంతో పోలిస్తే డెంగీ కేసులు ఖైరతాబాద్ జోన్‌లో సగానికి తగ్గాయి. చెరువుల్లోనూ తరచూ డ్రోన్ల ద్వారా మందులను పిచికారి చేస్తున్నాం. ప్రజలు తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి. ఎక్కువ కాలం నీరు నిల్వ లేకుండా చూడాలి. ఎంటమాలజీ విభాగం వారి సూచనలు పాటించాలి.

- గంగప్ప, సీనియర్ ఎంటమాలజిస్ట్, ఖైరతాబాద్ జోన్



జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రొ. వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, అశోక్ తదితరులు

31న జాబ్ మేళా

బేగంపేట, జూలై 27 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో ఈ నెల 31న జాబ్ మేళా నిర్వహించనున్నట్టు బేగంపెట సెంటర్ ప్రతినిధి అశోక్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం జాబ్‌మేళాకు సంబంధించిన పోస్టరును ప్రొ. వెంకటేశ్వర్లు, లక్ష్మణ్‌తో కలిసి అశోక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు చదువుతో పాటు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో రిటైలర్స్ అసోసియేషన్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సహకారంతో జూబ్లీహిల్స్‌లోని అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రధాన కార్యాలయంలో ఈ నెల 31న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో చదువు పూర్తయిన 18 నుంచి 27 సంవత్సరాల వయస్సు కలిగిన వారు ఈ జాబ్‌మేళాకు అర్హులని అన్నారు. అర్హులైన వారు గుర్తింపు కార్డు, బయోడేటా, రెండు ఫోటోలతో జాబ్ మేళాకు హాజరుకావాలని సూచించారు.



బోనాల వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, కార్పొరేటర్ వెంకటేష్ తదితరులు

వైభవంగా శ్రావణ మాసం బోనాలు

బంజారాహిల్స్, జూలై 27 (ఆంధ్రజ్యోతి): శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని ఫిలింనగర్‌లోని దుర్గా భవానీనగర్ బస్తీలో ఆదివారం బోనాల వేడుకలు వైభవంగా జరిగాయి. దుర్గా భవానీనగర్ బస్తీ అధ్యక్షుడు వేముల జగన్ అమ్మవారి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈదమ్మ- ఎల్లమ్మ ఆలయం వద్ద జరిగిన బోనాల వేడుకల్లో ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్, బాల్‌రెడ్డి ఈదమ్మ ఆలయంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మామాడి నర్సింగరావు, కాటూరి రమేష్, ఆకుల రాజు తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ సిల్క్ ఎక్స్‌పోకు విశేష స్పందన



ఉత్పత్తులను తిలకిస్తున్న సందర్శకులు

బంజారాహిల్స్, జూలై 27 (ఆంధ్రజ్యోతి): శ్రీనగర్‌కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో జగదీశ్వర్ హస్తకళా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నేషనల్ సిల్క్ ఎక్స్‌పో - 2025 నేటితో ముగియనుంది. దేశంలోని పలు రాష్ట్రాల చేనేత కారుల ఉత్పత్తులైన సిల్క్, కాటన్, డిజైనరీ చీరలతో పాటు పలు ఫ్యాన్సీ వస్తువులను ప్రదర్శిస్తున్నారు. చేనేత కళాకారుల ఉత్పత్తులు నేరుగా వినియోగదారులకు చేరాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రదర్శనను ఏర్పాటు చేశామని నిర్వాహకులు జయేశ్‌గుప్తా తెలిపారు.

నేడు లివర్ ఉచిత వైద్య శిబిరం

ఖైరతాబాద్, జూలై 27 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ హెపటైటిస్ దినాన్ని పురస్కరించుకుని సోమవారం లక్డీకాపూల్‌లోని గ్లెనిగల్స్ ఆస్పత్రిలో ఉచిత లివర్ ఆరోగ్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. సోమవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ శిబిరం ఉంటుందని, ఉచిత డాక్టర్ కన్సల్టేషన్‌తో పాటు ఫైబ్రో స్కాన్ (కాలేయ ఆరోగ్య పరీక్ష), బీపీ, షుగర్, హైపటైటిస్ బీ, సీ స్క్రీనింగ్ పరీక్షలు ఉచితంగా ఉంటాయని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆస్పత్రి ప్రజా సంబంధాల అధికారి తెలిపారు.

బోనాల వేడుకల్లో కార్పొరేటర్



పాటిగడ్డలోని బంగారు మహేశ్వరి ఆలయంలో ఆదివారం జరిగిన బోనాల వేడుకల్లో కార్పొరేటర్ మహేశ్వరి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు గిరి, బీఆర్ఎస్ నాయకులు శ్రీహరి, బంతి నర్సింహ, శేఖర్‌ముదిరాజ్ పాల్గొన్నారు.

- బేగంపేట, ఆంధ్రజ్యోతి



మాదాపూర్ అయ్యప్ప సొసైటీలోని వైఎస్ విగ్రహం సమీపంలో ధ్వంసమైన రోడ్డు

రోడ్లకు మరమ్మతులు చేయండి

- అధికారులకు స్థానికుల విజ్ఞప్తి

హైటెక్ సిటీ, జూలై 27 (ఆంధ్రజ్యోతి): నాలుగు రోజులుగా కురిసిన వర్షాలకు రోడ్లన్నీ గుంతలమయంగా మారాయి. ముఖ్యంగా మాదాపూర్ అయ్యప్ప సొసైటీలోని వంద అడుగుల రోడ్డు అధ్వానంగా మారింది. అలాగే, దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహం సమీపం, ట్రాఫిక్ సిగ్నల్ వద్ద రోడ్డు కూడా ధ్వంసమయింది. ఈ రహదారిలో రాకపోకలు సాగించాలంటే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. జీహెచ్ఎంసీ అధికారులు స్పందించి ధ్వంసమైన రహదారికి మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

త్వరలో బోరబండ రహదారి విస్తరణ పనులు

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి
- బోరబండలో డివిజన్ బూత్ కమిటీ సమావేశం



మాట్లాడుతున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి

బోరబండ, జూలై 27 (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న బోరబండ ప్రధాన రహదారి విస్తరణ పనులను త్వరలో చేపడతామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. షహీద్ తుర్రేబాజ్‌ఖాన్ కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం కాంగ్రెస్ బోరబండ డివిజన్ బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బోరబండలోని సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తామని హామీనిచ్చారు. త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తేనే బోరబండ అభివృద్ధికి అవకాశం ఉంటుందని చెప్పారు. బోరబండ డివిజన్ నుంచి 30 వేల మెజార్టీ సాధిస్తామని కార్యకర్తలు చెప్పడం ఉత్సాహాన్నిచ్చిందని మంత్రి తెలిపారు. సమస్యలు చెప్పడం ప్రజల హక్కు అని, వాటిని పరిష్కరించడం తమ బాధ్యత అని మంత్రి వివేక్ తెలిపారు. బోరబండ ప్రధాన రహదారి విస్తరణ త్వరగా జరిగేలా చూడాలని మంత్రిని కార్పొరేటర్ ఎండీ. బాబా ఫసియుద్దీన్ కోరారు. ఈ సమావేశంలో కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) చైర్మన్ వెంకట్రామిరెడ్డి, విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ దేవాలయ స్థల కేటాయింపునకు కృషి

- జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి



మేయర్ విజయలక్ష్మికి వినతిపత్రం అందజేస్తున్న బస్తీ వాసులు

బంజారాహిల్స్, జూలై 27 (ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12 లోని పెద్దమ్మ దేవాలయానికి స్థల కేటాయింపుకు కృషి చేస్తానని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి బస్తీ వాసులకు హామీ ఇచ్చారు. ఇటీవల రెవెన్యూ అధికారులు ఆలయాన్ని కూల్చివేయడం వివాదస్పదంగా మారిన విషయం తెలిసిందే. నాలుగు రోజులుగా ఆందోళన చేస్తున్న బస్తీ వాసులు ఆదివారం జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మిని కలిసి ఆలయాన్ని పునర్నిర్మించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ, ఆలయం విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. త్వరలోనే రెవెన్యూ మంత్రి, కలెక్టర్‌తో కలిసి సంఘటనా స్థలాన్ని సందర్శించి వాస్తవాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆమె బస్తీ వాసులకు చెప్పారు.

తొలగించిన కులాలను బీసీ జాబితాలో చేర్చాలి

- 27 కులాల బీసీ అసోసియేషన్ అధ్యక్షుడు మీరాకుమార్



సమావేశంలో మాట్లాడుతున్న అసోసియేషన్ అధ్యక్షుడు మీరాకుమార్

పంజాగుట్ట, జూలై 27(ఆంధ్రజ్యోతి): తెలంగాణలో బీసీ జాబితా నుంచి తొలగించిన 27 కులాలను తిరిగి చేర్చాలని తెలంగాణ 27 కులాల బీసీ అసోసియేషన్ అధ్యక్షుడు మీరాకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తమకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం 2014లో జీఓ నంబర్ 3 ద్వారా 27 కులాలను జాబితా తొలగించిందన్నారు. నాటి నుంచి నేటి వరకు ప్రభుత్వానికి అనేక సార్లు వినతిపత్రాలు అందించామని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా ఎక్కడా ఈ ప్రస్తావన తీసుకురావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి గత ప్రభుత్వం చేసిన తప్పిదాన్ని సరి చేయాలని కోరారు. రాష్ట్రంలో సుమారు 20 లక్షల జనాభా ఉన్న తమ కులాలను లెక్కించకపోవడం శోచనీయమన్నారు. కొన్ని కులాలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయని, జాతీయ బీసీ కమిషన్, తెలంగాణ బీసీ కమిషన్‌లకు కూడా వినతి పత్రాలు అందజేసినట్లు ఆయన వెల్లడించారు. సమావేశంలో అసోసియేషన్ నాయకులు అల్లసూరి అప్పారావు, భాస్కర్, రమ్యశ్రీ, వెంకట్ రాజు, సాయికృష్ణ, వెంకటరమణ, జగన్మోహన్‌రావు పాల్గొన్నారు.

కాటరాక్ట్ రహిత నియోజకవర్గమే ధ్యేయం

- సంఘ సేవకుడు డా.కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి



శివాజీనగర్‌లో ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఎర్రగడ్డ, జూలై 27 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్‌ను కాటరాక్ట్ రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే ధ్యేయమని సంఘ సేవకుడు డా.కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఎర్రగడ్డలోని ఛత్రపతి శివాజీనగర్‌లో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 148 మందికి పరీక్షలు నిర్వహించగా 13 మందికి కాటరాక్ట్ సమస్య ఉందని వైద్యులు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఆదివారం నియోజకవర్గంలోని ఒక బస్తీ, కాలనీలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘ సేవకులు నియోజకవర్గ ముఖ్య నాయకులు ఎర్ర కృష్ణకుమార్, లయన్ రాజశేఖర్, దీపక్ కాంబ్లే, శివకుమార్, రాజా, శ్రీధర్, కుమార్ కాంబ్లే, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ఖైరతాబాద్, జూలై 27 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ మార్కెట్ రోడ్డులో కేర్ ఆస్పత్రి వారు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శివలాలల్ యాదవ్ చారిటబుల్ ట్రస్టు వినతి మేరకు బంజారాహిల్స్ కేర్ ఆస్పత్రి వారు ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. బీపీ, షుగర్ పరీక్షలను చేయడంతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ట్రస్ట్ చైర్మన్ మహేష్‌యాదవ్, కేర్ ఆస్పత్రి వైద్యులు శ్రీజ, శివ, కాలనీ వాసులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ చిత్తశుద్ధిని చాటుకోవాలి : తలసాని



ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించనున్న ధర్నా పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

మారేడుపల్లి, జూలై 27 (ఆంధ్రజ్యోతి): బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్‌ను అమలు చేసి తన చిత్తశుద్ధిని చాటుకోవాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. వెస్ట్ మారేడుపల్లిలోని తన కార్యాలయంలో బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 1న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించనున్న ధర్నా పోస్టర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా బీసీలను మభ్య పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని విమర్శించారు. రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేరిస్తేనే చట్టబద్ధత వస్తుందని, ఈ విషయం ప్రభుత్వానికి తెలిసినా ఆ దిశగా చర్యలు చేపట్టడంలేదని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్‌కు చట్టబద్ధత కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సైదులుయాదవ్, నాయకులు అశోక్ యాదవ్, రమేష్, లింగ స్వామి, అభిలాష్, నరేష్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న 'కూచిపూడి'



నృత్య ప్రదర్శన చేస్తున్న వసీం రాజా

మాదాపూర్, జూలై 27 (ఆంధ్రజ్యోతి): సమ్మోహన ఆర్ట్స్ అకాడమీ గురువు కిరణ్మయి బోనాల ఆధ్వర్యంలో రెండవ రోజు "భారతీయ నృత్యన్వయ మహోత్సవ" ఏ ఫెస్టివల్ ఆఫ్ పరంపర ఆదివారం మాదాపూర్‌లోని శిల్పారామంలో కొనసాగింది. సంచలన స్కూల్ ఆఫ్ డాన్స్ పద్మకల్యాణ్ శిష్య బృందం వారు ప్రహ్లాదుడి పట్టాభిషేకం, వినరోభాగ్యం విష్ణు కథ అంశాలపై ప్రదర్శించిన కూడిపూడి నృత్యం అందరిని ఆకట్టుకుంది. అలాగే, నృత్యకారుడు వసీం రాజా మహాదేవ శంభో, జగదోదరణ, దేవం దేవం భజే అంశాలను ప్రదర్శించి మెప్పించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రొయ్యూరు శేషసాయి పాల్గొన్నారు.



చర్చిలో భక్తి గీతాలు ఆలపిస్తున్న యువతులు

ఘనంగా ఎల్ఈఎఫ్ చర్చి 90వ వార్షికోత్సవం

ఖైరతాబాద్, జూలై 27 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్‌లోని పురాతన లేమెన్స్ ఎవాంజెలికల్ ఫెలోషిప్ (ఎల్ఈఎఫ్) చర్చి 90వ వార్షిక వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. నగరంలోని పలు ప్రాంతాల క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. దైవ సేవకుడు బ్రదర్ అబ్రహం వార్షికోత్సవ సందేశాన్ని అందించారు. ప్రతి ఒక్కరూ క్రీస్తు బోధించిన మార్గంలో నడవాలని, దైవ చింతన కలిగి ఉండాలని కోరారు.

ఏపీజేకే నివాళి



దివంగత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆదివారం ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో టీడీపీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజ్మీర రాజనాయక్ ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు ఏబీఆర్ మోహన్, మాజీ కార్యదర్శి జగదీష్, జూబ్లీహిల్స్ డివిజన్ మాజీ అధ్యక్షుడు నరసింహ, మల్కాజిగిరి పార్లమెంట్ హుడా కమిటీ సభ్యులు హరి సురేష్ పాల్గొన్నారు.

- బంజారాహిల్స్, ఆంధ్రజ్యోతి



కళాకారుల్ని సత్కరిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్, రమణాచారి

శాస్త్రీయ సంగీత శిఖామణి మంగళంపల్లి బాలమురళీకృష్ణ: ఎంపీ ఈటల

- ఘనంగా బాలమురళీకృష్ణ జయంతి ఉత్సవం

రవీంద్రభారతి, జూలై 27 (ఆంధ్రజ్యోతి): శాస్త్రీయ సంగీతంలో శిఖరాగ్ర స్థాయికి చేరుకున్న గొప్ప సంగీత విద్వాంసుడు మంగళంపల్లి బాలమురళీ కృష్ణ అని ఎంపీ ఈటల రాజేందర్ కొనియాడారు. తెలుగు వర్సిటీలోని ఆడిటోరియంలో జాతీయ సంగీత కళాకారుల సంఘం ఆధ్వర్యంలో పద్మవిభూషణ్ డా.మంగళంపల్లి బాలమురళీకృష్ణ 95వ జయంతి వేడుకలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళారత్న డీవీ మోహనకృష్ణతో పాటు పలువురు కళాకారులను సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఈటల రాజేందర్ కళాకారులను సత్కరించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, శాస్త్రీయ కళలు మన సంస్కృతికి నిదర్శనమన్నారు. కర్ణాటక సంగీతంలో బాలమురళీకృష్ణ ఉన్నత స్థాయికి చేరుకున్నారని అన్నారు. నేటి తరం సంగీత కళాకారులకు బాలమురళీకృష్ణ ఆదర్శప్రాయులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి రాధారాణి, విశ్రాంత ఐఏఎస్ డా.కేవీ.రమణాచారి, విశ్రాంత ఐఏఎస్ అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

గన్ లైసెన్స్‌లను రెన్యూవల్ చేయాలి

సికింద్రాబాద్, జూలై 27 (ఆంధ్రజ్యోతి): తమ గన్ లైసెన్స్‌లను రెన్యూవల్ చేయాలని ఎక్స్ సర్వీస్‌మెన్లు, బ్యాంకుల్లో, ఏటీఎంల్లో పని చేసే వారు పోలీస్ శాఖను, ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల తమ లైసెన్స్‌ల రెన్యూవల్ అనుమతి కోసం పోలీస్ శాఖకు దరఖాస్తు చేసినప్పటికీ వారు రెన్యూవల్ చేయలేదన్నారు. ఈ మేరకు ఆదివారం సికింద్రాబాద్ పరిధిలోని ఎక్స్‌సర్వీస్‌మెన్లు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్‌ను వారి నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. గన్ లైసెన్స్‌లను రెన్యూవల్ చేయకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎక్స్ సర్వీస్ మెన్లు జీవనోపాధి కోల్పోతున్నారని, తమకు న్యాయం చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యను సీఎం రేవంత్‌రెడ్డి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీనిచ్చారు.



గాంధీ ఆస్పత్రి వద్ద అన్నదానం చేస్తున్న ధర్మశాస్త్ర సేవాసమితి ప్రతినిధులు

పేదలకు అన్నదానం

అడ్డగుట్ట, జూలై 27 (ఆంధ్రజ్యోతి) : చింతల్ మధుసూదన్‌రెడ్డినగర్‌కు చెందిన అయ్యప్ప ధర్మశాస్త్ర సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం గాంధీ ఆస్పత్రి ఆవరణలో రోగుల సహాయకులతో పాటు అనాథలకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎస్వీ ఇంజనీర్స్ సంస్థ అధినేత బత్తుల కృష్ణమూర్తి, రేఖ దంపతులు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు వెంకటస్వామి, పుల్లారావు, కేవీ రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్, జనార్ధన్‌రెడ్డి, శివకిషోర్, సుబ్రహ్మణ్యం, వంశీ, కృష్ణమూర్తి, సాయి కుమార్, తిరుపతిరావు, మహేష్, హేమలతలు పాల్గొన్నారు.



కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్‌ను కలిసి వినతిపత్రం సమర్పిస్తున్న ఎక్స్ సర్వీస్‌మెన్లు

గన్ లైసెన్స్‌లను రెన్యూవల్ చేయాలి

సికింద్రాబాద్, జూలై 27 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎక్స్ సర్వీస్‌మెన్లు బ్యాంకుల్లో, ఏటీఎంల్లో పనిచేయటానికి వారి గన్ లైసెన్స్‌లను రెన్యూవల్ చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు. ఇటీవల వారి లైసెన్స్‌ల రెన్యూవల్ అనుమతి కోసం కోసం పోలీస్‌శాఖకు దరఖాస్తు చేయటంతో వారు రెన్యూవల్ చేయడం లేదన్నారు. దీనితో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎక్స్ సర్వీస్‌మెన్లు జీవనోపాధి కోల్పోతున్నారని, తమకు న్యాయం చేయాలని కోరుతూ సికింద్రాబాద్ పరిధిలో ఎక్స్‌సర్వీస్‌మెన్లు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్‌ను వారి నివాసంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. సమస్యను సావధానంగా విన్న ఎమ్మెల్యే సమస్యను సీఎం రేవంత్‌రెడ్డి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని వారికి తెలిపారు.



మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని తిలకిస్తున్న నాయకులు, కార్యకర్తలు

మన్‌కీ బాత్ ప్రతీ భారతీయుడి హృదయాన్ని తాకుతుంది

మారేడుపల్లి, జూలై 27 (ఆంధ్రజ్యోతి): మన్ కీ బాత్ కార్యక్రమం ప్రతీ భారతీయుడి హృదయాన్ని తాకుతుందని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు జె. రామకృష్ణ అన్నారు. ఆదివారం ప్రధాని మంత్రి నరేంద్రమోదీ మనసులో మాట (మన్ కీ బాత్) 127వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని కంటోన్మెంట్ వార్డు 5లోని మహేంద్రహిల్స్‌లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు వీక్షించారు. కార్యక్రమంలో కంటోన్మెంట్ మాజీ బోర్డు సభ్యురాలు జె.అనురాధ, బీజేపీ వార్డు అధ్యక్షులు బల్ల సంతోష్, సచిన్, సీనియర్ నాయకులు కోటేశ్వర్, భిక్షపతిలతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బోనాల వేడుకల్లో కార్పొరేటర్



పాటిగడ్డలోని బంగారు మహేశ్వరి ఆలయంలో ఆదివారం జరిగిన బోనాల వేడుకల్లో కార్పొరేటర్ మహేశ్వరి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు గిరి, బీఆర్ఎస్ నాయకులు శ్రీహరి, బంతి నర్సింహ, శేఖర్‌ముదిరాజ్ పాల్గొన్నారు.

- బేగంపేట, ఆంధ్రజ్యోతి



జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రొ. వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, అశోక్ తదితరులు

31న జాబ్ మేళా

బేగంపేట, జూలై 27 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో ఈ నెల 31న జాబ్ మేళా నిర్వహించనున్నట్టు బేగంపెట సెంటర్ ప్రతినిధి అశోక్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం జాబ్ మేళాకు సంబంధించిన పోస్టరును ప్రొ. వెంకటేశ్వర్లు, లక్ష్మణ్‌తో కలిసి అశోక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు చదువుతో పాటు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో రిటైలర్స్ అసోసియేషన్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సహకారంతో జూబ్లీహిల్స్‌లోని అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రధాన కార్యాలయంలో ఈ నెల 31న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో చదువు పూర్తయిన 18 నుంచి 27 సంవత్సరాల వయస్సు కలిగిన వారు ఈ జాబ్‌మేళాకు అర్హులని అన్నారు. అర్హులైన వారు గుర్తింపు కార్డు, బయోడేటా, రెండు ఫోటోలతో జాబ్ మేళాకు హాజరుకావాలని సూచించారు.

సమాజానికి అవసరమైన సేవలు విస్తరిస్తాం

మల్కాజిగిరి, జూలై 27 (ఆంధ్రజ్యోతి): సమాజానికి అవసరమైన సేవా కార్యక్రమాలను మరింత విస్తరింపచేస్తామని లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ నూతన అధ్యక్షుడు ఏర్వ శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. క్లబ్ నూతన కమిటీ పదవీ ప్రమాణం సఫిల్‌గూడలోని జైన్స్‌బాలాజీ క్లబ్‌లో క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కళ్లెం కృష్ణారెడ్డి, సురేష్‌కుమార్ మండల సమక్షంలో నూతన కమిటీ పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షుడిగా ఏర్వశ్రీకాంత్‌రెడ్డి, కార్యదర్శిగా నటరాజ్‌రంగోజు, కోశాధికారిగా వేణుగోపాల్, సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ యువత అభివృద్ధి, మహిళల సాధికారిత, సేవా కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో లయన్ ఈటెల సమ్మయ్య, లయన్ లింగారెడ్డి, ఏర్వసత్తిరెడ్డి, జీడి సంపత్, జీడి బాలచందర్‌గౌడ్, కిరణ్‌కుమార్ పలువురు పాల్గొన్నారు.



దండు మారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీగణేశ్ తదితరులు



ముత్యాలమ్మ, పోచమ్మ ఆలయ బోనాల వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ సామలహేమ తదితరులు



ముత్యాలమ్మ, పోచమ్మ అమ్మవారికి బోనాలు తీసుకువచ్చిన ఆలయ చైర్మన్ కళాప్రకాశ్ కుటుంబ సభ్యులు



ముత్యాలమ్మ, పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న బీజేపీ ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి తదితరులు


ఘనంగా బోనాల జాతర



ముత్యాలమ్మ, పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదం సంతోష్‌కుమార్ తదితరులు

ముత్యాలమ్మ, పోచమ్మ ఆలయంలో..

బౌద్ధనగర్, జూలై 27(ఆంధ్రజ్యోతి): సీతాఫల్‌మండి మేడిబావిలో ముత్యాలమ్మ, పోచమ్మ ఆలయంలో ఆదివారం బోనాల జాతర వేడుకలు ఘనంగా జరిగాయి. భక్తులు అధికసంఖ్యలో బోనాలు ఎత్తుకుని అమ్మవార్లకి సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ పరికిబండ కళాప్రకాశ్, ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాసులు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ సామల హేమ, బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ కంది శైలజ, టీపీసీసీ కార్యదర్శి ఆదం సంతోష్‌కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కరాటే రాజు, బీజేపీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయచైర్మన్ నోముల ప్రకాశరావు, కనకట్ల హరి, రాచమల్ల సంగీత్, స్రామాట్ మల్లికార్జున్, కొండల్ వేంకటేశ్వరరావు, బీజేపీ డివిజన్ మాజీ అధ్యక్షుడు అంబాల రాజేశ్వరరావు, మాజీ కార్పొరేటర్ కందినారాయణ, పొట్టి శ్రీను, బాలాజీ పాల్గొని పోచమ్మ, ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిలకలగూడ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ అనుదీప్ ఆధ్వర్యంలో ఆలయం వద్ద భారీగా బందోబస్తును ఏర్పాటు చేశారు. సోమవారం ఫలహారబండ్ల, తొట్టెల ఊరేగింపుతో పాటు అదేరోజు ఆలయ ఆవరణలో రంగం కార్యక్రమం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు.



బౌద్ధనగర్‌లో జరిగిన వేడుకల్లో పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ కందిశైలజ, నాయకులు బెజ్జంకి రాజేష్, శ్రీకాంత్ తదితరులు

(బౌద్ధనగర్, ఆంధ్రజ్యోతి)

దండుమారమ్మ ఆలయంలో..

సికింద్రాబాద్, జూలై27(ఆంధ్రజ్యోతి): తెల్లవారుజామునుంచే నెత్తిన బోనాలతో తరలి వచ్చిన మహిళలు అమ్మవారిని దర్శించుకునేందుకు బారులు తీరిన భక్తులు, ఆకట్టుకున్న పోతురాజుల వీరంగాలు, ఆకర్షణీయంగా సాగిన ఫలహార బండ్ల, తొట్టెల ఊరేగింపుతో సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లోని బలంరాయి దండు మారమ్మ జాతర ఆదివారం ఘనంగా జరిగింది. కంటోన్మెంట్‌తో పాటు జంటనగరాల నుంచి భక్తులు తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. కంటోన్మెంట్ శాసనసభ సభ్యులు శ్రీగణేశ్, కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద, మాజీ సభ్యులు బి.అనిత ప్రభాకర్, ప్యారసాని శ్యామ్‌కుమార్, పి.నళినికిరణ్, బోయినపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ ముప్పిడి గోపాల్, కాంగ్రెస్ నాయకుడు శ్యాంసన్‌రాజు ఈ వేడుకల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

ఆదివారం బలంరాయిలోని శ్రీదేవీ దండుమారమ్మ, అంబేడ్కర్‌నగర్‌లోని సీతల పోచమ్మ అమ్మవారి ఆలయాలను కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముప్పిడి గోపాల్, కృష్ణ, దాల్ రాజు, జగదీష్, సన్నీ, చిన్నరాజు, డబ్బేట శ్రీను, సంతోష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



దండు మారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న జంపన ప్రతాప్

మహేంద్రహిల్స్‌లో..

మారేడుపల్లి, జూలై27, (ఆంధ్రజ్యోతి): శ్రావణమాస బోనాల జాతర పండుగను పురస్కరించుకుని మహేంద్రహిల్స్‌లోని వనదుర్గ మాత అమ్మవారిని ఆదివారం కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీగణేష్ దర్శించుకుని, పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు, ప్రధాన అర్చకులు వేణు మాధవశర్మ, తుకారం గేట్ సీఐ శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. మారేడుపల్లిలోని జయప్రకాష్‌నగర్, లోహినగర్‌లోని పోచమ్మ, ఎల్లమ్మ ఆలయాలతో పాటు అంబేద్కర్‌నగర్‌లోని నల్ల పోచమ్మ ఆలయాల్లో శ్రీ గణేష్ పూజలు నిర్వహించారు. నాయకులు సి సంతోష్ యాదవ్, బాబురావు, వల్లబ్, నర్సింగరావు, రౌతు రాజయ్య, పి రాజయ్య, సత్యనారాయణ, బస్తీ నాయకులు బోనాల జాతర ఉత్సవాల్లో పాల్గొన్నారు. కాగా మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక అంబేద్కర్‌నగర్‌లోని నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.



ముత్యాలమ్మ, పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ నోముల ప్రకాశరావు తదితరులు



మేడిబావి ముత్యాలమ్మ పోచమ్మ ఆలయంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న టీడీపీ సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వల్లారపు శ్రీనివాస్‌కుమార్ తదితరులు. (బౌద్ధనగర్, ఆంధ్రజ్యోతి)



బోనాలు తీసుకువెళుతున్న యువతులు



దండు మారమ్మ ఆలయం వద్ద బోనాలతో మహిళలు

కాంగ్రెస్ చిత్తశుద్ధిని చాటుకోవాలి : తలసాని



ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించనున్న ధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

మారేడుపల్లి, జూలై 27 (ఆంధ్రజ్యోతి): బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్‌ను అమలు చేసి తన చిత్తశుద్ధిని చాటుకోవాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం వెస్ట్ మారేడుపల్లిలోని తన కార్యాలయంలో బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 1న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించనున్న ధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా బీసీలను మభ్య పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని విమర్శించారు. పారదర్శకత లేకుండా కులగణన చేపట్టి హడావుడిగా అసెంబ్లీలో బిల్లును చేసి రాష్ట్రపతికి ఆమోదం కోసం పంపిందని, బిల్లును ఆమోదించడం కాదు చట్టబద్ధత కల్పించాలని తాము ఆనాడే కోరామని తెలిపారు.రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేరిస్తేనే చట్టబద్ధత వస్తుందని, ఈ విషయం ప్రభుత్వానికి తెలిసినా ఆ దిశగా చర్యలు చేపట్టడంలేదని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్‌కు చట్టబద్ధత కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్మనబోయిన సైదులు యాదవ్, నాయకులు అశోక్ యాదవ్, రమేష్, లింగ స్వామి, అభిలాష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న లెక్చరర్లు

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

● కోఆర్డినేటర్ డాక్టర్ అడవి రాజు

నేరేడ్‌మెట్, జూలై 27 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీలో నిర్వహించే జాబ్ మేళాలో అర్హతగల విద్యార్థులు పాల్గొని వినియోగించుకోవాలని కోఆర్డినేటర్ డాక్టర్ అడవి రాజు కోరారు. ఆదివారం వినాయకనగర్ డివిజన్ పరిధిలోని వాజ్‌పేయ్‌నగర్‌లోని మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో కలిసి ఆయన జాబ్ మేళా బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 31న రిటైలర్ అసోసియేషన్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారి సహకారంతో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ జూబ్లీహిల్స్ నుందు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. జాబ్ మేళాను వినియోగించుకోవాలని ఆయన విద్యార్థులను కోరారు. కార్యక్రమంలో జువాలజీ విభాగం హెడ్ డాక్టర్ కిషోర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ హెడ్ డాక్టర్ దయాకర్, లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఎలివేటెడ్ కారిడార్ బాధితుల కుటుంబాలతో మాట్లాడుతున్న జంపన ప్రతాప్

బాధితులకు న్యాయం జరిగేలా కృషి

బోయినపల్లి, జూలై 27 (ఆంధ్రజ్యోతి) : ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంలో భాగంగా ఇళ్లు, స్థలాలు కోల్పోయే ప్రజల సమస్యను స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేష్ దృష్టికి తీసుకెళ్లి తగిన న్యాయం జరిగేలా కృషి చేస్తానని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ హామీ ఇచ్చారు. ఈ కారిడార్ నిర్మాణంలో భాగంగా ఇళ్లు, స్థలాలు కోల్పోతున్న చిన్నతోకట్ట, సంజీవయ్యనగర్, వీకర్ సెక్షన్ స్థానికులు ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జంపన ప్రతాప్‌కు స్థానికులు తమ సమస్యలు తెలిపారు. 2013 చట్టం ప్రకారం ఇళ్లకు ఇళ్లు, భూమి విలువ ప్రకారం ఆర్థిక సహాయం అందజేయాలని కోరారు. ఈ సందర్భంగా జంపన మాట్లాడుతూ స్థానికుల అభ్యర్థన మేరకు వారి డిమాండ్లను ఎమ్మెల్యే శ్రీగణేష్ దృష్టికి తీసుకువెళ్లి తగిన న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు డి.ఎం అశోక్‌కుమార్, యాదవరావు, కుమార్, రవీందర్, యాదయ్య, శ్రీధర్, భారతమ్మ, స్వరూప, విజయ, అరుణ, రజని తదితరులు పాల్గొన్నారు.

సమాజ అభివృద్ధి పౌరుడి సామాజిక బాధ్యత



హరియాణా నాగరిక్ సంఘ్ చికిత్సాలయంలో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, భానుక నర్మద



హరియాణా నాగరిక్ సంఘ్ చికిత్సాలయాన్ని పరిశీలిస్తున్న ఎంపీ ఈటెల రాజేందర్

● గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

బోయినపల్లి, జూలై 27 (ఆంధ్రజ్యోతి) : సమాజాన్ని అభివృద్ధి చేయడం ప్రతి పౌరుని సామాజిక బాధ్యత అని అందులో భాగంగా వివిధ వర్గాల సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు ఎవరి శక్తి మేరకు వారు సేవా కార్యక్రమాలను కొనసాగించాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. కంటోన్మెంట్, సిక్ విలేజ్‌లో హరియాణా నాగరిక్ సంఘ్(హెచ్.ఎన్.ఎస్) ఆధ్వర్యంలో నూతనంగా హరియాణా నాగరిక్ సంఘ్ చికిత్సాలయాన్ని నిర్మించారు. దీని ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్, ఎంపీ ఈటెల రాజేందర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సివిలియన్ నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద మల్లిఖార్జున్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని హెచ్.ఎన్.ఎస్ చైర్మన్ అంజనీకుమార్ అగర్వాల్‌తో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ హరియాణా నాగరిక్ సంఘ్ సభ్యులతో పాటు నిరుపేదలకు వైద్య సేవలందించాలనే సంకల్పం అభినందనీయమన్నారు.

సమాజంలో అత్యవసరమైన వైద్య సేవలను అందించడంలో ప్రభుత్వ యంత్రాంగంతో పాటు, హెచ్.ఎన్.ఎస్ చికిత్సాలయం లాంటి సేవా సంస్థలు భాగస్వామ్యం కావడం అభినందనీయమన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారాన్ని అందిస్తామని చెప్పారు. అనంతరం చికిత్సాలయ్ చైర్మన్ అంజనీకుమార్ అగర్వాల్ మాట్లాడుతూ త్వరలోనే అధునాతన వైద్య పరీక్షలను కూడా ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు. రేషన్‌కార్డు లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో ఉచితంగా వైద్య సేవలను అందించేందుకు చర్యలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎన్.ఎస్ అధ్యక్షుడు పదమ్ జైన్, సలహాదారులు రామ్ గోయల్, పురషోత్తం అగర్వాల్, సభ్యులు దీపక్ బింద్రాజ్, సుశీల్ అగర్వాల్, సందీప్ మిట్టల్, నారాయణ్ చౌదరి, హర్యాణా సేవా సంఘం అధ్యక్షుడు రాజేందర్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.



మర్యాద పూర్వక కలయిక

ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి ఆదివారం తెలంగాణ రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు రమేష్, రాజేందర్, శివాజీ, శ్రీను, చరణ్, అరుణ్, శ్యామ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

- తార్నాక, ఆంధ్రజ్యోతి

తైక్వాండో పోటీల్లో బంగారు పతకం



సీతాఫల్‌మండికి చెందిన కాలేరు ప్రియాంక సరూర్‌నగర్‌లో ఇండోర్ స్టేడియంలో జరిగిన తైక్వాండో రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకాన్ని గెలుచుకుని మొదటిస్థానంలో నిలిచింది.

- బౌద్ధనగర్, ఆంధ్రజ్యోతి